# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
18 ఫిబ్రవరి 2026




## నల్లబెల్లిలో ఘనంగా
## కేసీఆర్ జన్మదిన వేడుకలు

**నల్లబెల్లి, ఫిబ్రవరి 17 (నినాదం):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మండల పార్టీ ఆధ్వర్యంలో చేపట్టారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పద్నాలుగు సంవత్సరాల పాటు నిరంతర పోరాటం సాగించిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని పునరుద్ధరించి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాకారం చేసిన కారణజన్ముడు కేసీఆర్ అని పేర్కొన్నారు.ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలుస్వీకరించిన తరువాత 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, కల్యాణలక్ష్మి వంటి సంక్షేమ–అభివృద్ధి పథకాల ద్వారా రాష్ట్రాన్ని సుభిక్ష దిశగా నడిపిన దూరదృష్టి గల నాయకుడు కేసీఆర్ అని అన్నారు. పదేళ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టారని పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా నల్లబెల్లి బస్టాండ్ ఆవరణలో బాణాసంచా పేల్చి భారీ కేక్ కట్ చేశారు. అనంతరం పెద్ద చెరువు సమీపంలో జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు అరటి పండ్లు పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలను నిర్వహించడం పార్టీ ప్రత్యేకత అని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, సర్పంచులు నాగేల్లి జ్యోతి, పులి రమేష్, మచ్చిక రవి, ఉపసర్పంచ్ గుమ్మడి వేణు, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జులు గందె శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లీ శివాజీ, మామిళ్ళ మోహన్ రెడ్డి, సట్ల శ్రీనివాస్ గౌడ్, మండల సర్పంచుల ఫోరం మాజీ చైర్మన్ నాన్నబోయిన రాజారాం యాదవ్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, యూత్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ వేడుకలు ముగిశాయి.



## ఘనంగా కే.సి.ఆర్
## 72వ జన్మదిన వేడుకలు

**అశ్వాపురం,ఫిబ్రవరి 17 (నినాదం):**

అశ్వాపురం మండలం సీతారామపురం గ్రామంలోని మానవీయ వృద్ధాశ్రమంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి 72వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులతో కలిసి నాయకులు కేక్ కట్ చేసి పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కే.సి.ఆర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లుమల్లా రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, సీనియర్ నాయకులు దైదా నారాయణరెడ్డి, కందుల కృష్ణార్జునరావు, సూదిరెడ్డి గోపిరెడ్డి, నక్కనబొయిన పాపారావు, నేలపట్ల సత్యనారాయణ రెడ్డి, మునుకోటి ప్రమీల, సర్పంచులు మంద్రు రామకృష్ణ, ముర్రం సమ్మయ్య, లకావత్ రామారావు, ఉపసర్పంచులు బొలినేని గణేష్, గాడిద మహేష్, మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దాల రామకృష్ణతో పాటు నాయకులు గొర్రెముచ్చు వెంకటరమణ, శివారపు డాక్టర్ బాబు, కడారి వేణు, మంగళగిరి రామకృష్ణ, మందా హుస్సేన్, మేడుదుల నవీన్, బానోత్ నగేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. సామాజిక బాధ్యతను ప్రతిబింబించేలా వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహిస్తూ కే.సి.ఆర్ జన్మదినాన్ని ప్రత్యేకంగా జరుపుకున్నారు.

### బంజారాల సాంప్రదాయాలను ప్రతిబించేలా
# సంత్ సేవాలాల్ విగ్రహం
## ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి కేవస్ శ్రీనివాస్ రాజ్

**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 17 (నినాదం)**

లంబాడీల సాంప్రదాయాలను సంస్కృత ప్రతిబింబించేలా సంతు సేవాలాల్ మహారాజ్ విగ్రహా నిర్మాణానికి సంబంధించిన పక్కా ప్రణాళికతో త్వరలో ప్రకటన చేయనట్టు ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి కేఎస్ శ్రీనివాస్ రాజు తెలిపారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి కే .యస్ శ్రీనివాస్ రాజ్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ, ఇతర గిరిజన నాయకులు మరియు అధికారులు కలిసి నాగర్ కర్నూల్ జిల్లా





అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలం మద్దిమడుగు గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహా స్థాపనకు ప్రతిపాదించిన 20 ఎకరాల స్థలాన్ని వారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య కార్యదర్శి శ్రీనివాస్ రాజ్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని దేశంలోనే అతిపెద్దదిగా నిర్మించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి, స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు పేర్కొన్నారు. లంబాడీల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా విగ్రహా నిర్మాణానికి సంబంధించి పది నెలల్లో పక్కా ప్రణాళికలు రూపొందించి, త్వరలో అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపాదిత స్థలం నల్లమల్ల అటవీ ప్రాంత పరిధిలో ఉండటంతో భౌగోళిక పరిస్థితులు, భద్రతా అంశాలు, రవాణా సౌకర్యాలు మరియు ప్రజలకు సులభ వసతులు ఉండేలా వంటి అంశాలను అధికారులు సమగ్రంగా చర్చించి ప్రణాళికలు రూపొందించి ముఖ్యమంత్రికి సమర్పించనున్నట్లు తెలిపారు. స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు. బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకుడిగా గుర్తింపు పొందిన సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహా నిర్మాణం ద్వారా సమాజానికి, దేశానికి గౌరవ సూచకంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. స్థానిక గిరిజన నాయకులతో చర్చించి అందుకు అనుగుణంగా విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.
అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని



ఇక్కడ ఏర్పాటు చేయడం దేశానికి ఒక దిక్సూచిగా నిలుస్తుందని నల్లమల్ల ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి సంకల్పించడం ఎమ్మెల్యేగా నా అదృష్టంగా భావిస్తున్నానని, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మద్దిమడుగు ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలోనే నల్లమల్ల ప్రాంతం సుస్థిరంగా నిలిచిపోయేలా ముఖ్యమంత్రి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కృష్ణా నదిపై వంతెనను నిర్మిస్తే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు రమణ సౌకర్యంతో పాటు మద్దిమడుగు పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పం ముఖ్యమంత్రికి బలంగా ఉండడం గిరిజనుల అదృష్టంగా భావిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. సమ్మక్క సారక్క జాతరలో ఏ విధమైన అభివృద్ధి చెందిందో మద్దిమడుగు అదే తరహాలో అభివృద్ధి చెందాలని సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారని, మైదాన ప్రాంతంలో నివసించే గిరిజనులను అభివృద్ధి పరచాలని ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఉందని అదే స్థాయిలో ముఖ్యమంత్రి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్లో సంత్ సేవాలాల్ విగ్రహాలకు ఆదర్శంగా తీసుకొని నల్లమల్లలో అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసే విగ్రహాన్ని దేశస్థాయి ప్రతిష్టను ప్రతిబింబించేలా ఉంటుందని ఎంపీ ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ...,
గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గిరిజన ల అదృష్టంగా భావిస్తున్నామని, గిరిజన ప్రాంతాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు అదేవిధంగా గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పరుస్తూ వారి ఆర్థిక స్థితిగతులను పెంచే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆలోచనలు ముందుకు తీసుకుపోయే విధంగా జిల్లా యంత్రాంగం అన్ని వసతులతో పాటు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విగ్రహ ఏర్పాట్లకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ విగ్రహ ఏర్పాట్లు రానున్న సంవత్సర కాలంలో పూర్తిచేసేలా నిరంతరం జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ , ఆలిండియా బంజారాల నాయకుడు రామ్ నాయక్, ఇతర గిరిజన నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### గుర్తు తెలియని వ్యక్తి
## మృతదేహం లభ్యం

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం) :**

నగరంలోని 3వ టౌన్ పరిధిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై హరిబాబు తెలిపారు. ఈ నెల 14న నాందేవ్ వాడలోని తిరుమల వైన్స్ ఎదుట గల రోడ్డు ప్రక్కన ఓ గుర్తు తెలియని వ్యక్తి పడిపోవడంతో ఓ వ్యక్తి అంబులెన్స్ లో జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. దీంతో గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం



మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతి చెందిన వ్యక్తి నల్లనిషర్టు ధరించి, కోలమొహం కలిగి ఉన్నాడని, సుమారు 35–40 సంవత్సరాల మధ్య వయస్సు ఉంటుందన్నారు. ఎవరైనా గుర్తు పడితే సంబంధిత 3వ పోలీ స్ స్టేషన్ కు లేదా 8712659839, 8712659717కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఫోటో అండ్ వీడియోగ్రాపర్ల రాష్ట్ర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులకు ఘన సన్మానం

**ఆర్మూర్, ఫిబ్రవరి 17 (నినాదం):**



బాల్కొండ నియోజకవర్గం కమ్మరపల్లి మండల ఫోటో స్టూడియో, అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా లుక్క గంగాధర్ ఏకగ్రీవంగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా కమ్మర్పల్లి మండలంలో గల ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు లుక్క గంగాధర్ ను పూలమాలలతో, శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా లుక్క గంగాధర్ మాట్లాడుతూ, ప్రతి ఫోటో గ్రాఫర్లు , వీడియో గ్రాఫర్లు, తమ విధిగా రాష్ట్ర సంక్షేమ సంఘం లో సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. అలాగే రాష్ట్ర, జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం మీటింగ్లకు హాజరై ఫోటోగ్రాఫీ వస్తున్న నూతన అప్డేట్లను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని కోరారు.ఫోటో వర్క్ షాప్ లకు ఫోటోగ్రాఫర్లు వెళ్తూ, తమ నైపుణ్యాన్ని అప్డేట్ చేసుకుంటూ, కష్టమర్లకు నాణ్యమైన ఫోటోగ్రాఫర్ ని అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంగరి రవీందర్, ఉపాధ్యక్షులు సారా ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి పసుపుల లింగమూర్తి, కోశాధికారి పొట్టేటి నర్సయ్య, ఫోటోగ్రాఫర్స్ మహేష్, సంపత్,అమీర్,శ్రీకాంత్, అజయ్, క్రాంతి, నాగేష్,ఉబేద్,నవీన్ మండల ఫోటో, అండ్ వీడియో గ్రాఫర్స్, తదితరులు, పాల్గొన్నారు.



### శాంతినగర్‌లో
## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 17( నినాదం)**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్ పట్టణంలోమంగళవారం వడ్డేపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణ సూరి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణ సూరి మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత ఉద్యమ ప్రగతి రథసారథి బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని కేసీఆర్ అనే మూడు అక్షరాలు జై తెలంగాణ యుద్ధ నినాదం,దశాబ్దాల ఆకాంక్షల ప్రతిధ్వని,తెలంగాణ ఆత్మగౌరవ గర్జన అని పేర్కొన్నారు. కేసీఆర్ అంటే.. ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం, తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్య సూర్యోదయం అని తెలిపారు. కేసీఆర్ ఒక ఉద్యమం ఒక విజన్, యుగ ప్రభంజనం అని వ్యాఖ్యానించారు.యావత్ తెలంగాణను ఏక తాటిపై నడిపి, ఉద్యమం పుట్టించి,ఆ ఉద్యమాన్ని రాష్ట్ర ఆవిర్భావంగా తీర్చిదిద్దిన దృఢసంకల్పం అని అన్నారు.ఉద్యమనిర్మాతగా ప్రగతి ప్రదాతగా దేశచరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించుకున్న మీ జన్మదినం తెలంగాణ ప్రజలకు పర్వదినం అని అన్నారు. కేసీఆర్ నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని, జాతికి మీ నాయకత్వం మరిన్ని దశాబ్దాలు దిశా నిర్దేశనం చేయాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రజలకు ఎనలేని విశ్వాసం,ఎనలేని ప్రేరణ అయిన ప్రియతమనేత కేసీఆర్ కి మరోసారి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**ఆర్మూర్, ఫిబ్రవరి 17 ( నినాదం):**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి బ్యాడ్మింటన్ అసోసియేషన్ 2026– 2027 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని మంగళవారం రోజున అందరి బ్యాడ్మింటన్ కార్యవర్గ సభ్యుల అభిప్రాయంతో ఏకగ్రీవంగా కమ్మర్పల్లి బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగింది. కమ్మర్పల్లి బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులుగా లుక్క గంగాధర్, ఉపాధ్యక్షులుగా భోగా శ్యామ్, ప్రధాన కార్యదర్శిగా చిలివేరి పవన్ కుమార్, కోశాధికారిగా చి లివేరి ప్రసాద్, సహాయ కార్యదర్శిగా కొమ్ముల శ్రీనివాస్ ల తో నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు లుక్క గంగాధర్, తోపాటు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, కమ్మర్పల్లి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ను అందరి సహకారంతో, సమన్వయంతో క్లబ్బును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని వారన్నారు. అంతేకాకుండా నిస్వార్థంతో సేవ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ క్లబ్ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి సీఎం కప్ అర్చరీలకి ఎంపికైన శ్రీనిక
### గత కలెక్టర్, ముదిరాజ్ సంఘ సభ్యులు మద్దుల శ్రీనికకు సన్మానాలు

**ఆర్మూర్, ఫిబ్రవరి 17 (నినాదం):**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని డొంకేశ్వర్ మండలం తొండకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్య అభ్యసిస్తున్న మద్దుల శ్రీనిక అనే విద్యార్థిని నిజాంబాద్ జిల్లా స్థాయిలో జరిగిన ఆర్చరీ బాలికల విద్య విభాగంలో మద్దుల శ్రీనిక అనే విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. జిల్లాస్థాయి క్రీడలలో గోల్డ్ మెడల్ సాధించిన మద్దుల శ్రీనిక అనే విద్యార్థిని అత్యధిక ప్రతిభ కనబరచడంతో, ఈనెల 19 నుండి 21 వరకు ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి అర్చరి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాలో జరిగిన బాలికల అర్చరి క్రీడా పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరచడంతో గత కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ప్రతిభ చాటి గోల్డ్ మెడల్ సాధించిన శ్రీనిక విద్యార్థినికి జిల్లా కలెక్టర్ స్వయంగా సన్మానించి సత్కరించి మెమెంటో అందజేశారు. అదేవిధంగా ముదిరాజ్ సంఘ సభ్యులు సైతం శ్రీనిక విద్యార్థిని అభినందించి ఘనంగా సన్మానించి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో పోటీలలో విద్యతోపాటు క్రీడలలో రాణించాలని వారు అభినందిస్తూ విద్యార్థిని ప్రోత్సహించారు. దీంతో ఖమ్మంలో ఈ నెల 19 నుండి 21 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనేందుకు మద్దుల శ్రీనిక అనే విద్యార్థిని రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా రాణించాలని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా అర్చరి కోచ్ డాక్టర్ పి. రవిశంకర్ ను కూడా మద్దుల శ్రీనిక రాష్ట్ర స్థాయిలో కూడా రాణించేలా తీర్చిదిద్దుతున్నందుకు ఆయనకు ప్రశంసలు కురిపిస్తున్నారు.

### భావోద్వేగ ప్రసంగాలు ప్రజలను
# ఎక్కువ రోజులు మభ్యపెట్టలేవు
### నేరుగా నిధులు తెచ్చే బాధ్యత మీది కాదా?.. ఇతర ప్రాంతాల్లో బీజేపీ మద్దతుతో కాంగ్రెస్ చైర్మన్లు అయ్యారు
### 2 సంవత్సరాలు మంత్రిగా ఉండి కరీంనగర్‌కు తీసుకొచ్చిన ప్రధాన ప్రాజెక్ట్ ఏది?: జివి రామకృష్ణ రావు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు

**కరీంనగర్, ఫిబ్రవరి, 17(నినాదం)**

కరీంనగర్ మేయర్ ఎన్నికలపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మండి పడ్డ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు మంగళవారం రోజున నక్షత్ర హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జివి రామకృష్ణ రావు మాట్లాడుతూ,కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల తర్వాత కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాశతో చేసిన రాజకీయ నాటకం మాత్రమే. తన నియోజకవర్గ పరిధిలో హుజురాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట, సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి వంటి మున్సిపాలిటీల్లో బీజేపీని గెలిపించలేకపోయిన నాయకుడు ఇప్పుడు ఒకే ఒక్క మేయర్ విజయం మీద అహంకార రాజకీయాలు చేస్తున్నారు.కరీంనగర్ అభివృద్ధి గురించి మాట్లాడాల్సింది పోయి కాంగ్రెస్‌ఎంఐఎం, బిఆర్ఎస్ కుట్ర అంటూ కల్పిత కథలు చెప్పడం రాజకీయ పరిపక్వత కాదని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. గిఫ్ట్ టు మోదీ అంటే ప్రజలకు రిటర్న్ గిఫ్ట్ ఎక్కడ మేయర్ పదవి మోదీ, అమిత్ షాలకు గిఫ్ట్ అంటున్నారు.అలా అయితే కరీంనగర్ ప్రజలకు అభివృద్ధి రూపంలో రిటర్న్ గిఫ్ట్ తేవాలి అన్నారు. నిజానికి బండి స్వయంగా ఒక మాస్టర్ ప్లాన్ రూపంలో కుట్రను, రూపొందించాడు. 7సంవత్సరాలనుండి, గుర్తుకు రాని



అభివృద్ధి ఇప్పుడు కేంద్ర మంత్రుల దగ్గరికి మునిసిపల్ పాలక వర్గాన్ని తీసుకోని పోతాను అనడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. సంజయ్ కేంద్ర మంత్రి అని మర్చిపోయారు.కరీంనగర్‌లో మరో శక్తికేంద్రం ఏర్పడకూడదనే ఉద్దేశంతో బీజేపీ మేయర్ ఏర్పాటుపై బండి సంజయ్ ఆసక్తి చూపలేదు. స్వతంత్ర కార్పొరేటర్లను ఉద్దేశపూర్వకంగా సమీకరించలేదు. బీజేపీలో చేరేందుకు ముందుకు వచ్చిన నలుగురు స్వతంత్ర కార్పొరేటర్లను తిరస్కరించారు.కాంగ్రెస్‌కు పరోక్షంగా సహాయం చేయడానికి అన్ని రాజకీయ డ్రామాలు చేసి, తన శిబిరంలో ఉన్న ఇద్దరు కార్పొరేటర్లను విడుదల చేశాడు. ఇది అతని కుట్రకు స్పష్టమైన సాక్ష్యం. దాని ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని అతను భావించాడు, కానీ బీఆర్ఎస్ అది జరిగేలా చేయలేదు.అన్నారు.కుట్ర కథలు, స్వీయ సానుభూతి డ్రామా ఆడిన సంజయ్బీఆర్ఎస్ ఎప్పుడూ బీజేపీ మేయర్ ఏర్పాటును అడ్డుకోలేదు,అడ్డుకోవాలనుకుంటే మేయర్ అయ్యే పరిస్థితి రాదు అన్నారు.ఇది అంతా బండి సంజయ్ స్వీయ కల్పన ప్రజలు గ్రహించాలన్నారు. ముందుగా ఒక కుట్ర కథ తయారు చేయడం తనను తాను హీరోగా ప్రాజెక్ట్ చేసుకోవడం ఊహాజనిత విలన్ సృష్టించడం.తరువాత సానుభూతి కోసం రాజకీయ నాటకం ఆడడం తానే హీరో, తానే బాధితుడు, ఎదుటి వాళ్లు విలన్లు అనే రాజకీయ స్క్రిప్ట్ రాస్తూ సానుభూతి సంపాదించే ప్రయత్నం చేస్తున్నారు.బీఆర్ఎస్ ఎప్పుడూ అభివృద్ధి రాజకీయాలనే చేస్తుంది.నిరాధార ఆరోపణలు, ఊహా కథలు, భావోద్వేగ ప్రసంగాలు ప్రజలను ఎక్కువ రోజులు మభ్యపెట్టలేవు. కరీంనగర్ ప్రజలు మాటలు కాదు,పనులు చూస్తారు.ఈ విలేకరుల సమావేశం లో నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, పొన్నం అనిల్ కుమార్, జక్కని ఉమాపతి, కంజర్ల రేణుక,తదితరులు పాల్గొన్నారు.



## మెట్‌పల్లి మున్సిపల్ ఎన్నికలు సాఫీగా పూర్తి

**మెట్‌పల్లి, ఫిబ్రవరి 17 (నినాదం):**

మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేశామని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, దాదాపు 50 రోజుల పాటు ఎన్నికల నిర్వహణలో మున్సిపల్ సిబ్బంది కృషి చేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, అకౌంట్స్, సానిటేషన్, మెప్మా విభాగాల సిబ్బందితో పాటు పారిశుధ్య కార్మికులు, వాటర్ సప్లై, ఎలక్ట్రిషన్, కలెక్షన్స్ సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్లే ఎన్నికలు శాంతియుతంగా పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అన్ని విభాగాల సిబ్బందికి కమిషనర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సౌండ్ సిస్టం వితరణ

**గుండాల, ఫిబ్రవరి 17 నినాదం):**



గుండాల ఎంపీపీఎస్ పాఠశాలకు 1990–19994 ఒకటి నుండి 5వ తరగతి మరియు 1998– 1999 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సౌండ్ సిస్టం పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తవిడిశెట్టి రాంబాబు, వాంకుడోత్ భీకోజి, ఈసం రాజశేఖర్,వాగబోయిన కౌసల్య, జవ్వాజి అరుణ,బి. కౌసల్య,కోర్స ఆదినారాయణ , పి.కాంతారావు,ఊకే వెంకటేశ్వర్లు,నునావత్ నరసింహారావు, పాఠశాల హెచ్‌ఎం రమేష్ ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి ,వెన్నెల, ప్రమీల, శరత్ బాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. పాఠశాలకు సౌండ్ సిస్టం అందించడం చాలా సంతోషమని పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల అభివృద్ధిలో వారి సహకారం తీసుకుంటానని పాఠశాలను ముందుకు తీసుకెళ్తానని ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడారు. సౌండ్ సిస్టం అందజేసిన 1998–1999 ఎస్ ఎస్ సి బ్యాచ్ కి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం
18 ఫిబ్రవరి
2026


## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ శ్రీమతి కే. హరిత**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17(నినాదం) :** జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ మరియు సూర్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో, మహిళా శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షణలో "బాల్య వివాహము భారత్ - 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం" లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ భాస్కర్ తో కలిసి ప్రత్యేక ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రచార వాహనం మైక్ సదుపాయంతో జిల్లాలోని గ్రామాలు, మండలాలు, గిరిజన ప్రాంతాలలో పర్యటిస్తూ బాల్య వివాహాలపై అవగాహన కల్పించనుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వాటి నివారణ కోసం అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు. బాల్యం ఎంతో విలువైన దశ అని, ప్రతి బాలబాలికకు విద్య, ఆరోగ్యం, రక్షణ హక్కులు కల్పించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల్య వివాహం చట్టపరంగా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి బాల్య వివాహాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ఈ 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం ద్వారా పాఠశాలలు, కాలేజీలు, గ్రామ సభలు, ఆశ్రమ పాఠశాలలు మరియు గిరిజన తండాలలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో లగిరిజన సంక్షేమ శాఖ డిడి రమా దేవి, డిసిపిఓ మహేష్ , డిహెచ్ఈడబ్ల్యు కోఆర్డి నేటర్ శారద , స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్లు సంతోష్ కుమార్, ప్రభు, దేవాజి తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల పవన్ మృతి బాధాకరం.

**నివాళులర్పించిన కూరగాయల వ్యాపారులు..**



**జమ్మికుంట ఫిబ్రవరి 17 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో మంగళవారం విషాద ఛాయలు కమ్ముకున్నాయి. గత మూడు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన ఆవుల పవన్‌కు జమ్మికుంట కూరగాయల మార్కెట్ వ్యాపారులు ఘనంగా నివాళులు అర్పించారు. మార్కెట్ ప్రాంగణంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పుష్పాంజలి ఘటిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించారు. ఆవుల పవన్ హైదరాబాద్ నగరం నుండి ప్రతిరోజూ జమ్మికుంట కూరగాయల మార్కెట్‌కు తాజా కూరగాయలను సరఫరా చేస్తూ అనేక సంవత్సరాలుగా వ్యాపార సంబంధాలు కొనసాగించారు. ఆయన సమయపాలన, నాణ్యతకు ప్రాధాన్యం, మాట తప్పని స్వభావం కారణంగా మార్కెట్ వ్యాపారులందరిలో విశ్వాసాన్ని సంపాదించారు. చిన్నచిన్న వ్యాపారులు కూడా ఆయనపై ఆధారపడి తమ జీవనోపాధిని కొనసాగించేవారని వ్యాపారులు పేర్కొన్నారు. వ్యాపారులు మాట్లాడుతూ, "పవన్ గారి మరణం మాకు తీరని లోటు. ప్రతి ఉదయం ఆయన వాహనం మార్కెట్‌కు చేరితేనే మా పనులు ప్రారంభమయ్యేవి. సరుకుల విషయంలో ఎప్పుడూ రాజీ పడని ఆయన నిజాయితీ గల వ్యక్తి. ఇలాంటి మనిషిని కోల్పోవడం మా మార్కెట్‌కు మాత్రమే కాదు, మొత్తం వ్యాపార వర్గానికే నష్టం" అని భావోద్వేగంతో తెలిపారు. మార్కెట్ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, పవన్ కేవలం సరఫరా దారుడే కాకుండా కుటుంబ సభ్యుడిలా మమేకమయ్యారని గుర్తు చేశారు. వ్యాపార లావాదేవీల్లో పారదర్శకత పాటిస్తూ, ఎప్పుడూ స్నేహపూర్వకంగా వ్యవహ రించే వారని అన్నారు. కష్టకాలంలో కూడా మార్కెట్‌కు సరుకు అందించేందుకు ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపేవారని వివరించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరి రాజకుమార్, పిసర రాజు, దొంత రవేన రమేష్ యాదవ్, స్వప్న, గౌరమ్మ, వెంకటేశ్వర్లు, ఉంచు రాజు, స్వరూప తదితరులు పాల్గొన్నారు. మార్కెట్‌లోని అనేక మంది వ్యాపారులు, కార్మికులు హాజరై తమ గౌరవాన్ని తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు



**కల్వకుర్తి,ఫిబ్రవరి17 (నినాదం) :** బీఆర్ఎస్ నాయకులపై ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతుందని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ యడ్మ సత్యం లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ నుంచి 8 మంది కౌన్సిలర్లు విజయం సాధించారు. అందులో బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఒక కౌన్సిలర్ అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి చైర్మన్ పదవిని కట్టబెట్టి, ఆమనగల్ మున్సిపాలిటీలో ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడం జరిగిందని బీఆర్ఎస్ నాయకులు సోమవారం నిరసన చేయడంతో ప్రభుత్వం తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పై కేసులు నమోదు చేయడంతో మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కలకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ యడ్మ సత్యం లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల వెంకటేష్‌పై అక్రమ కేసు పెట్టడం రాజకీయ కక్ష సాధింపు చర్య అని ఆరోపించారు. ప్రజాస్వా మ్యాన్ని కూనిచేసే విధంగా వ్యవహరించిన అధికార పార్టీ చర్యలను తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన ప్రజా ప్రతినిధులను ప్రలోభాలకు గురిచేసి పార్టీ మార్పులు చేయించడం ప్రజా తీర్పుకు అవమానమని పేర్కొన్నారు. ఆర్య వైశ్య సంఘం నాయకులు, బీఆర్ఎస్ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు ఉప్పల వెంకటేష్‌పై ప్రభుత్వం నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వివిధ అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను అణచివే యాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, బావండ్ల మధు, కల్వకుర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్ షాహెద్, వెల్దండ మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్,యంగంపల్లి సర్పంచ్ యాదగిరి రెడ్డి,పట్టణ, మండల సంబంధించిన వివిధ మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్లు,మాజీ సర్పంచ్లు, వార్డు సభ్యులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్పర్సన్‌కు అభినందనలు వెల్లువ



**కోదాడ, ఫిబ్రవరి 17 (నినాదం):** కోదాడ మున్సిపల్ చైర్పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబును పట్టణ ప్రముఖులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా హుజూర్నగర్ మాజీ మండల అధ్యక్షులు సాముల శివారెడ్డి మాట్లాడుతూ అపార రాజకీయ అనుభవంతో పట్టణ అభివృద్ధికి కృషి చేసి పదవికి వన్నె తేవాలని ఆకాంక్షించారు. చైర్పర్సన్ కుసుమ వెంకటరత్నం బాబు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆశీస్సులతో ఈ బాధ్యతలు చేపట్టానని, వారి సహకారంతో కోదాడ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెల్ల సీతారామయ్య, పారిశ్రామిక వేత్త గంట సత్యనారాయణ, మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, పోటు రంగారావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మున్సిపల్ డీఈ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్‌కు ఉత్తమ పనితీరు పురస్కారం



**అశ్వాపురం,ఫిబ్రవరి 17 (నినాదం):** అణుశక్తి విభాగం ఆధ్వర్యంలో ముంబైలో నిర్వహించిన 37వ హెవీ వాటర్ డే--2026 కార్యక్రమంలో మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్‌కు ఉత్తమ పనితీరు పురస్కారం లభించింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని ప్లాంట్ జనరల్ మేనేజర్ జి. శ్రీనివాస్ స్వీకరించారు.ముంబైలోని అణుశక్తి విభాగం సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి అణుశక్తి విభాగం చైర్మన్ అజిత్ కుమార్ మహంతి అధ్యక్షత వహించారు. మాజీ చైర్మన్ ఏ.ఎన్. వ్యాస్, స్పేస్ కమిషన్ సభ్యురాలు మజేన్, భాభా అణు పరిశోధన కేంద్రం డైరెక్టర్ వివేక్ భాసిన్, హెవీ వాటర్ బోర్డు ప్రధాన కార్యనిర్వాహక అధికారి సత్యకుమార్, డైరెక్టర్లు వి.వి.ఎస్. ప్రసాద్, కె.వి. థాలే తదితరులు హాజరయ్యారు.మణుగూరు యూనిట్ తరఫున జనరల్ మేనేజర్ జి. శ్రీనివాస్‌తో పాటు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, ఊకే వెంకటేశ్వర్లు, డి.వి. చారి, సాసా జి.ఎస్. విష్ణువర్ధన్ రాజు, ప్రభాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూరపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ అవార్డు సాధనలో అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, కాంట్రాక్టర్లు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు, డీఆర్‌సీసీ, సీఐఎస్ఎఫ్ సిబ్బంది ప్లాంట్‌కు పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరి కృషి కీలకమని అభినందించారు. మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్‌కు ఈ అవార్డు లభించడం సంస్థ ఉన్నత పనితీరు, క్రమశిక్షణ, నిబద్ధతకు నిదర్శనమని, భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## విద్యార్థుల సమస్యల కోసం ఉద్యమించేది ఏఐఎస్ఎఫ్

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై**
**ఉద్యమాలకు విద్యార్థులు సిద్ధం కావాలి**
**ఏఐఎస్ఎఫ్ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి**
**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం) :** దేశంలో, రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలపై నిరంతర ఉద్యమిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, విద్యార్థులు మత రాజకీయాలను తరిమి కొట్టాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు విద్యార్థి లోకం సిద్ధం కావాలని, ఫిబ్రవరి 18నుండి 20వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ఏఐఎస్ఎఫ్ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మణికంఠ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో 90 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, దేశంలో, రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధాలపై నిరంతర విద్యార్థుల పక్షాన నిలుస్తూ ఉద్యమాలు చేస్తుంది ఏఐఎస్ఎఫ్ అని, కేంద్రంలో అధికారంలో బిజెపి ప్రభుత్వం విద్యార్థుల తరగతి గదుల్లో మత విద్వేషాలు రెచ్చగొడుతూ విద్యార్థులను రాజకీయంగా ఓట్ల కొరకు వాడుకుంటున్నారని, బిజెపి 12 ఏళ్ల పాలనలో విద్యార్థులకు చేసింది ఏమీ లేదని, తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులున్న తెలంగాణ విద్యార్థులకు కేంద్రం నుండి తీసుకువచ్చిందేమీ లేదని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఫిబ్రవరి 18 నుండి 20 వరకు నిజామాబాద్ లో జరిగే ఏఐఎస్ఎఫ్ నాలుగవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే, కూనంనేనీ సాంబశివరావు, ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు తక్కలపల్లి శ్రీనివాసరావు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్, జాతీయ ఉపాధ్యక్షుడు అశోక్ స్టాలిన్, విద్యావేత్తలు ప్రొఫెసర్లు హాజరుకానున్నారని,ఈ మహాసభలకు తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపిక చేయబడిన 500 మంది విద్యార్థి ప్రతినిధులు హాజరుకానున్నారని, ఈ మహాసభల్లో పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు విద్యార్థి ఉద్యమాలకు సిద్ధమవుతామని, మహాసభల విజయవంతనికి విద్యార్థులు కృషి చేయాలని మణికంఠ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోతు రఘురాం నాయక్, జిల్లా అధ్యక్షుడు సుబోద్, జిల్లా సహాయ కార్యదర్శి కుశాల్, సంజయ్, కార్తీక్, కోశాధికారి అనూష, నాయకులు కిషోర్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## జవాబుదారితనం పెంచేందుకు ఆర్టిఐ చట్టం దోహదం చేస్తుంది

**సమాచారం ఇప్పించడమే అంతిమ లక్ష్యం**
**8నెలల్లో 9వేల అప్పీళ్ల పర్శికారం,13 శాఖల్లో జీరో పెండింగ్**
**రాష్ట్ర సమాచార కమిషనర్లు**




**కరీంనగర్, ఫిబ్రవరి 17(నినాదం):** అధికారుల్లో జవాబు దారి తనం పెంచేందుకు ఆర్టిఐ చట్టం దోహదం చేస్తుందని, దరఖాస్తుదారుకు సమాచారం ఇప్పించడమే కమిషన్ అంతిమ లక్ష్యమని రాష్ట్ర సమాచార కమిషనర్లు పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించిన రాష్ట్ర సమాచార కమిషనర్లు పివి శ్రీనివాసరావు, భోరెడ్డి అయోధ్య రెడ్డి, మోసినా పర్వీన్, దేశాల భోపాల్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2025 మే 14న రాష్ట్ర సమాచార కమిషనర్లుగా తాము బాధ్యత తీసుకునే నాటికి 17 వేలా 808 రెండవ అప్పీళ్లు రాష్ట్ర కమిషన్లో పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. 8 నెలల్లో ఇప్పటివరకు 15 జిల్లాలలో పర్యటించి అక్కడే వాదనలు విన్నామని తెలిపారు. ఇలా సుమారు 9 వేల అప్పీళ్లను పరిష్కరించామని అన్నారు. ఇంత త్వరగా అప్పీళ్లను పరిష్కరించడం దేశంలోనే మొదటిసారిగా పేర్కొన్నారు. 13 శాఖల్లో కేసుల సంఖ్య జీరోకి తెచ్చామని తెలిపారు. సగటున నెలకు 643 కేసులు పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మిగిలిన జిల్లాల్లో పర్యటించి పెండింగ్ కేసులన్నీ పరిష్కరిస్తామని తెలిపారు. అర్జీదారుకు సమాచారం ఇప్పించడమే కమిషన్ అంతిమ లక్ష్యమని తెలిపారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

**మొండికుంట గ్రామసభలో ప్రజల స్వరానికి ప్రాధాన్యం**



**అశ్వాపురం, ఫిబ్రవరి 17 (నినాదం) :** మండల పరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ మర్రి సంధ్య అధ్యక్షత వహించారు. గ్రామ సభ ప్రారంభంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గ్రామపంచాయతీకి వచ్చిన నిధులు, వాటి వినియోగం, ఇప్పటికే పూర్తైన అభివృద్ధి పనుల వివరాలను సభకు వివరించారు. గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న వివిధ శాఖల గ్రామస్థాయి అధికారులు తమ శాఖల ద్వారా గ్రామ ప్రజలకు అందిస్తున్న సేవలు, అమలులో ఉన్న పథకాలు, ఎదుర్కొంటున్న సమస్యలను సభ ముందుంచారు. సభలో గ్రామ ప్రజలు చురుకుగా పాల్గొని తమ సమస్యలను వెల్లడించారు. ముఖ్యంగా గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాల కొరత, కొత్తగా నిర్మించిన గృహాలను పంచాయతీ రికార్డుల్లో నమోదు చేయాల్సిన అవసరం వంటి అంశాలను ప్రస్తావించారు. అదేవిధంగా బీజీ కొత్తూరు రహదారి వెంబడి ఉన్న ఇళ్లలోకి దుమ్ము దూళి రాకుండా తరచుగా నీరు చల్లే చర్యలు తీసుకోవాలని కోరారు. సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ, గ్రామసభలో వచ్చిన ప్రతి సమస్యను ప్రాధాన్యంగా తీసుకొని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులు అందిన వెంటనే అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి అన్ని శాఖల అధికారులు, గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో ఉపాధి హామీ ఏపీవో సీతారామయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ చల్లమల్ల శివకుమార్, వార్డు సభ్యులు తోట చైతన్య, రామిడి శంబారెడ్డి, మూతి రమణి, రామగిరి చంద్రకళ, కొల్లు మంగమ్మ, ఆకిటి సిద్ధార్థ రెడ్డి తదితరులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.గ్రామసభ ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయడం పంచాయతీ పాలనలో పారదర్శకతకు నిదర్శనంగా నిలిచింది.

## రిపోర్టర్" రాములు" మరణం బాధాకరం

**రిపోర్టర్ కుటుంబానికి అండగా ఉంటాం**
**కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించిన, భీమ్ భరత్, మధుసూదన్ రెడ్డి**





**చేవెళ్ల ఫిబ్రవరి 17( నినాదం) :** ఇటీవల గుండె పోటుతో మరణిం చిన షాబాద్ ఆంధ్రప్రభ రిపోర్టర్ కడుమూరి రాములు కుటుం బానికి అండగా ఉంటామని చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి పామేన భీమ్ భరత్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు..మంగళవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలోని ఎంఎస్ గార్డెన్‌లో మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో, ఇటీవల గుండెపోటుతో మరణించిన రిపోర్టర్ రాములు సంస్మరణ సభ నిర్వహించారు. సంస్కరణ సభ కార్యక్రమానికి చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీంభరత్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మధుసూదన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన వాళులర్పించారు. అనంతరం రాములు కుటుంబానికి భీంభరత్ ఆర్థిక సాయం అందజేస్తూ, ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టులు సమాజం కోసం నిరంతరం శ్రమిస్తారని, తమ కుటుంబాన్ని కూడా పక్కనపెట్టి త్యాగం చేసే వృత్తి వారిదని భీంభరత్ పేర్కొన్నారు. 40 ఏళ్లు దాటిన ప్రతి రిపోర్టర్ తప్పనిసరిగా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. రాములు మంచితనానికి మారుపేరని స్మరించుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు, హెల్త్ కార్డుల విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో,సీనియర్ రిపోర్టర్లు, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు సలీం, కార్యదర్శి యాదయ్య, టిపిసిసి కార్యదర్శి రామ్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి చిన్నయ్య హోప్ ఫౌండేషన్ కొండ విజయ్ పాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ రెడ్డి, షాబాద్ మండల సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెర్లలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**తెలంగాణ ఆత్మగౌరవ జెండాను ఢిల్లీ కోటపై ఎగరేసిన ధీశాలి... కేసీఆర్**



**మల్హర్ ఫిబ్రవరి 17 (నినాదం):** తెలంగాణ జాతిపిత రైతు బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి కే సి ఆర్ జన్మదినం సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పుట్ట మధన్న, ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, ఆధ్వర్యంలో మండల కేంద్రం తాడిచర్ల సెంటర్లో కేసీఆర్,జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల మధ్యన కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించడం జరిగింది , ఈ కార్యక్రమంలో అన్నమనేని మధుసూదన్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు తాజా మాజీ ఎంపీటీసీ 1 రావుల కల్పన మొగిలి, (కెవుడా) రాజేశ్వర్ రావు, వార్డు సభ్యులు కామ బాపు, శ్యామ్, రాజయ్య, మేనం బాపు,గుమ్మడి రవిందర్, గట్టయ్య, సాంబయ్య, సిద్దుల ఓదెలు, కిషన్ రావు, మహేష్ ,నరేష్,రమేష్, శ్రీనివాస్, కిరణ్ కుమార్,మండల నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ గారి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, తెలంగాణ
18 ఫిబ్రవరి 2026


# ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం):** ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఐడిఓసీలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్యతో కలిసి ఇంటర్ పరీక్షలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కానున్నాయని, పరీక్షలకు సమన్వయంతో పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్న నేపథ్యంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో చేరుకునేలా సూచనలు చేయాలని తెలిపారు. పరీక్షల విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు. జిల్లాలో ఇంటర్ పరీక్షల కోసం 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 25 పరీక్షా కేంద్రాల ద్వారా 6,216 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 6,437 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 10 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్షా సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన ఫర్నీచర్ ఉండేలా చూడాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు మౌలిక సదుపాయాలు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ లు పరీక్షల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. సెల్ ఫోన్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఎట్టి పరిస్థితిలో పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదని, ఎవరూ తీసుకురాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య, వైద్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి

## కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి17 (నినాదం) :** జిల్లాలో ఫిబ్రవరి 18న శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం10:30 గంటలకు నాగవరంలోని బంజారా భవన్ లో ఈ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు.జిల్లాలోని గిరిజనులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలందరూ ఈ వేడుకల్లో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కలెక్టర్ కోరారు. జయంతి కార్యక్రమాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర అంశాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమ స్థలంలో అవసరమైన వేదిక, సౌండ్ సిస్టం, కూర్చునే సదుపాయాలు పక్కాగా ఏర్పాటు చేయాలని తెలిపారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

# బంజారాల సన్మార్గ స్ఫూర్తిదాత సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్





**మహబూబాబాద్ ,ఫిబ్రవరి 17(నినాదం ):** పట్టణంలోని భవానినగర్ ప్రాథమిక పాఠశాలలో గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గూగులోత్ కిషన్ నాయక్ సారధ్యంలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బంజారాల దైవం సేవాలాల్ మహారాజ్ వారు బంజారాలను ఒకే తాటిపై తీసుకువచ్చి సన్మార్గ మార్గంలో నడిపించిన గొప్ప త్యాగశీలి, ఆకలితో ఉన్న వాళ్లను ఆదుకోవాలని, దాహంతో ఉన్నవాళ్ళకు దాహం తీర్చాలని, దారి తెలియకుండా ఉన్న వాళ్లకు సక్రమ మార్గంలో ప్రయాణించేలా సేవలందించాలని సత్యమును ఎప్పుడూ పలకాలని, అబద్దాలాడరాదని అహింసా మార్గంలో పయనించాలని నీతి, నిజాయితీ నిబద్ధత ఉండాలని యావత్ బంజారా జాతికి సందేశం ఇచ్చిన గొప్ప తాత్వికవేత్త సేవాలాల్ మహారాజ్. సేవాలాల్ జయంతులు చేసిన మాత్రాన వారి ఆశయాలు ప్రజల్లో తీసుకెళ్లడం సరిపోదు, వారు ఏ మార్గంలో పయనించాలని చెప్పారో ఆ మార్గంలో పయనించి బంజారా విముక్తి కోసం,వారి హక్కుల కోసం, వారి పక్షాన ఉండి ఆదుకోవాలని కిషన్ నాయక్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వరరావు కాంప్లెక్స్ హెచ్ఎం సిరి నాయక్, గిరిజన హక్కుల సంగం రాష్ట్ర కోకన్వీనర్ భూక్య శ్రీనివాస్,వార్డు కౌన్సిలర్ బోడ రవికుమార్, ప్రధానోపాధ్యాయులు శోభారాణి,ఉపాధ్యాయ బృందం కవిత, శోభారాణి చంద్రం,కవిత, మాజీ కౌన్సిలర్ భూక్య లక్ష్మి, లకావత్ పద్మ, సిఆర్పి ఉప్పలయ్య, గూగులోత్ దేవి,రిటైర్డ్ కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట్రాజ్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం కిషన్ నాయక్ విద్యార్థులందరికీ నోటుబుక్కులు, పెన్నులు,బిస్కెట్స్, చాక్లెట్స్ పంపిణీ చేశారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి17 (నినాదం):** గోపాల్ పేట మండలం పోల్కెపహాడ్ గ్రామానికి చెందిన ఎర్రమోని బీసయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్, ఉమ్మడి గోపాల్ పేట మండల కాంగ్రెస్ ఇంచార్జ్ మంద సత్యశీలారెడ్డి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన ఆయన మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి రూ.5000 వేల ఆర్థిక సాయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా అందించారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ నక్క బంగారయ్య యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. తన వంతు సాయంగా రూ.2000 వేలు ఆ కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంపన్న, వడ్డెమాన్ శివ, కాంగ్రెస్ నాయకులు వడ్డెమాన్ వెంకటస్వామి, ఎదుట్ల రవి, పానపాడు మహేష్, కేతేపల్లి మల్లేష్, చెన్నగళ్ళ స్వామి, శ్రీరామ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు శిక్షణ

- పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి పద్మజ



**మునుగోడు, ఫిబ్రవరి 17 (నినాదం):** మునుగోడు మండలం. పులిపుల గ్రామంలో , మంగళవారం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయం అధికారి ఎస్ పద్మ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈరోజు మునుగోడు మండలం పులిపలుపుల గ్రామంలో రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందని అన్నారు. ప్రతి మంగళవారం ఉదయం 10 గంటలకు వివిధ వ్యవసాయానికి సంబంధించిన అంశాల మీద వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యూనివర్సిటీ కి సంబంధించిన సైంటిస్టులు మరియు రైతులు వారు పండించిన పంట విధానాల మీద రైతుల ద్వారా ప్రత్యక్షంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించడం జరుగుతుందని తెలిపారు.కాబట్టి మునుగోడు మండలంలోని రైతులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోగలరని మునుగోడు మండలంలో మునుగోడు, కొంపల్లి, పులిపలుపుల రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్స్ ఉన్నవి. కావున మండలంలోని రైతులందరూ తమకు దగ్గరలో ఉన్న రైతు వేదికలలో ఈ కాన్ఫరెన్స్ కు పెద్ద ఎత్తున హాజరయ్యి వివిధ అంశాల మీద శిక్షణ పొందవలసిందిగా కోరారు. సేంద్రియ వ్యవసాయం చేయడం వలన దిగుబడి తగ్గుతుంది అనే అపోహ రైతులలో ఉన్నది కాబట్టి మొత్తంగా సేంద్రియ వ్యవసాయం కాకుండా కనీసం సెమి ఆర్గానిక్ అంటే కొంతవరకైనా ఎరువులు, పురుగు, కలుపు మందులను తగ్గిస్తూ, సేంద్రియ విధానాల ద్వారా పంటలు పండించడం వలన భూమి ఆరోగ్యం బాగోవడమే కాకుండా దిగుబడి తగ్గుతుంది అన్న భయం కూడా పోతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. నరసింహ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**మునుగోడు, ఫిబ్రవరి 17 (నినాదం):** మునుగోడు నియోజకవర్గ చండూరు పట్టణ మున్సిపాలిటీలో బి ఆర్ ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పట్టణ ప్రజలు పార్టీ నాయకులు, కార్యకర్తల, యువత మహిళలు భారీ ఎత్తున పాల్గొని టపాకాయలు కాల్చి కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా రాష్ట్రానికి సంక్షేమ పథకాలను అందించిన ఏకైక నాయకుడు కెసిఆర్ అని అన్నారు. దేశంలోని మన తెలంగాణ రాష్ట్రని ప్రత్యేక స్థానంలో నిలిపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్త పార్టీ సతీష్, తాండూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ద గోని వెంకన్న గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రామగిరి సుభాష్, మహిళా మండల అధ్యక్షురాలు పెండ్యాల గీత, కౌన్సిలర్ లు తేలుకుంట్ల రాజకుమారి, కొండ్రెడ్డి మధు, సామ సుజాత, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాలపై సమీక్ష



**కోదాడ, ఫిబ్రవరి 17 (నినాదం):** అనంతగిరి మండలంలో పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలపై మంగళవారం ఎంఈఓ తల్లాడ శ్రీను అధ్యక్షతన సమావేశం జరిగింది. ఎమ్మార్వో హిమబిందు, ఎంపీడీవో హరిసింగ్ నాయక్ ప్రధానోపాధ్యాయులకు సూచనలు అందించారు. మండలంలోని 7 ఉన్నత పాఠశాలల నుంచి 107 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. ప్రీ-ఫైనల్ మార్కుల ఆధారంగా గ్రూపులుగా చేసి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

# గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి: వీరబాబు



**కోదాడ, ఫిబ్రవరి 17 ( నినాదం):** మండల గ్రామపంచాయతీ కార్మికులు నెలలుగా జీతం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల అధ్యక్షులు వీరబాబు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... మండలంలో గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు సక్రమంగా అందకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జీతంతోనే ఆధారపడి కుటుంబాలు గడుస్తాయని కానీ ప్రభుత్వం జీతాలను పెండింగ్లో ఉంచడంతో అప్పులు తెచ్చే కుటుంబాలను నడిపించుకోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న జీతాన్ని తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కురుమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**కమలాపూర్, ఫిబ్రవరి 17 (నినాదం):** కమలాపూర్ పట్టణ కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కురుమ సంఘము నాయకులు మంగళవారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీ అధ్యక్షులు గొట్టే మహేందర్ ఉపాధ్యక్షులు గొట్టే రమేష్(చిన్న), గౌరవ అధ్యక్షులు గొట్టే రమేష్ ,కార్యదర్శి ఎగితే అయిలు కొమురు,కోశాధికారి దయ్యాల రవి కార్యదర్శి డైరెక్టర్ లు గొట్టే రవి, గొట్టే రాజశేఖర్, ఎగితే సతీష్, దయ్యాల సదానందం, గొట్టే లింగయ్య,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మృతురాలు కుటుంబానికి బియ్యం అందజేత



**కమలాపూర్, ఫిబ్రవరి 17 (నినాదం):** కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన సముద్రాల అచ్చమ్మ ఈ మధ్య కాలంలో అనారోగ్యం మృతి చెందారు.మంగళవారం కమలాపూర్ మాజీ ఎంపీటీసీ మాట్ల వెంకటేశ్వర్లు మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి,50 కిలోల బియ్యాన్ని అందచేశారు.అదేవిధంగా భవిష్యత్ లో ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా తెలిపారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**మహదేవపూర్ ఫిబ్రవరి 17, (నినాదం):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కెసిఆర్) జన్మదిన వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని చౌకీదారు చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. మండల పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, మండల పార్టీ అధ్యక్షురాలు స్వప్న, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మండల యూత్ అధ్యక్షుడు అలీమ్ ఖాన్, పెండ్యాల మనోహర్, ఆన్కారి ప్రకాష్, తడుకల రమేష్, కలికోట దేవేందర్, కూర తోట శ్రీహరి, అరుణ,కూరతోట రాకేష్, మేసినేని రవీందర్, నరసింహస్వామి, మహేష్, తోపాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం
18 ఫిబ్రవరి
2026


## పదిహేనేళ్లుగా ఒకే పార్టీ ఒకే జెండాతో ముందుకు

**నీకు మాదిరి ఊసరవెల్లిలా పార్టీలు మారలేదు**

**ఓటమితో మతిభ్రమించి నిరాధార అరూపణలు**

**మాజీ సర్పంచ్ చాట్ల సదానందం**

**యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 17, (నినాదం):** నీతిగా నిజాయితీగా పదిహేనేళ్లుగా కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజలకు సేవలాందిస్తూ ఒకే పార్టీ ఒకే జెండా నినాదంతో నిబద్ధతుతో ముందుకు సాగుతున్నామని,ఏ ఎండకు ఆ గొడుగు పట్టే కొందరు వలస నాయకుల మాదిరిగా అధికారం, పదవి కోసం పార్టీలు మారలేదని వెంకట్రావుపల్లి మాజీ సర్పంచ్ చాట్ల సదానందం అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు..అనుమానం పాతరోగం అన్న విధంగా..కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటమి పాలుకవడంతో కార్పొరేటర్ అభ్యర్థి బత్తిని శ్రీనివాస్ గౌడ్



మతిభ్రమించి ప్రవర్తిస్తూ,నిరాధార అరూపణలు చేస్తున్నాడని అన్నారు. అధికారం ఉన్నా లేకున్నా గత పదిహేనేళ్లుగా నీతినిజాయితీతో కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజలకు సేవలాందిస్తున్నామని గుర్తు చేశారు. అధికారం, పదవి వ్యామోహంతో ఊసరవెల్లి మాదిరిగా పార్టీలు మారుతున్న నువ్వు...నికార్సైన కాంగ్రెస్ వాదులమైన మమ్ములను విమర్శించడం సిగ్గు చేటన్నారు. రాజకీయ లాభపేక్షతో, స్వార్ధ ప్రయోజనాల కోసం ఎవరు పార్టీలు మారారో డివిజన్ ప్రజానీకానికి తెలుసన్నారు. అడ్డదారిలో పార్టీ బీ ఫారం పొందిన నువ్వు కాంగ్రెస్ లోని దొంగల వల్ల నేను ఓడిపోయాను అని చెప్పాడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్పొరేటర్ టికెట్ కోసం బీఆర్ఎస్ కోరుకంటి చందర్, పుట్ట మధును, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు తిరిగి.. ఎక్కడ టికెట్ దక్కకపోవడంతో నక్క వినయం ప్రదర్శించి, అడ్డదారిలో కాంగ్రెస్ పార్టీ టికెట్ పొందిన విషయం జగమెరిగిన సత్యమన్నారు. బీఫారం కొరకు ఏ బీఆర్ఎస్, ఏఐఎఫ్బి పార్టీల చుట్టూ తిరగలేదని డివిజన్ పోశమ్మ గుళ్లో ప్రమాణనం చేయాలని...తిరిగినట్లు నేను ఆధారాలతో నిరూపిస్తానని సవాల్ విసిరారు.ఇప్పటికైనా ఇలాంటి నిరాధార, అనవసరపు ఆరోపణలు మానుకోవాలని హితావు పలికారు.ఈ విలేకరుల సమావేశంలో శనిగరం తిరుపతి, శిలారపు లక్ష్మణ్, పూసల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కుటుంబాలలో వెలుగులు నింపిన కేసీఆర్

**టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్**

**యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 17,(నినాదం):** జాతీయ కార్మిక సంఘాలు స్వార్థ ప్రయోజనాల కోసం కాల రాసిన వారసత్వ ఉద్యోగాలను స్వరాష్ట్రం ఏర్పాటుతో తిరిగి ప్రారంభించి మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సింగరేణి కార్మిక కుటుంబాల్లో వెలుగులు నింపారని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రామగుండం రీజియన్-2 ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కెసిఆర్ బర్త్ డే ను పురస్కరించుకొని యూనియన్ ఆఫీసులో ఏర్పాటు చేసిన వేడుకలకు అయన ముఖ్య అతిధిగా హాజరై పాల్గొని కేక్ కట్ చేసి




స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. జాతీయ కార్మిక సంఘాలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టిన హక్కులను, వారసత్వ ఉద్యోగాలను ప్రమోషన్ పాలసీలను అనేక ప్రయోజనాలను తిరిగి అందించారని అన్నారు. అనంతరం ఇటీవల కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు బుర్ర శశికల, మందల రమ, తాళ్ల రాజయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మందల కిషన్ రెడ్డీ, బుర్ర ముత్యాలు, కటకం సతీష్, ధరణి మల్లేశ్వర్ రావు, బేతి చంద్రయ్య, ముస్కుల అనిల్ రెడ్డి, మామిడి తిరుపతి, జీవన్, అశోక్, టీఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ పులి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## 5వ డివిజన్.. పారిశుద్ధ్యం అధ్వానం

**బయటికొస్తే.. ముక్కు మూసుకోవాల్సిందే..!**

**చెత్త కదలదు.. మురుగు పోదు**

**మంచిర్యాల, ఫిబ్రవరి 17 (నినాదం):** ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు దిశ నిర్దేశం చేస్తారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే కలిగే ప్రయోజనాలు వివరిస్తారు. అదే యంత్రాంగం నిర్లక్ష్యంతో మంచిర్యాల కార్పొరేషన్ లో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా మారింది. కొన్ని ప్రాంతాల్లో మెరుగైన పారిశుధ్య నిర్వహణ లేక ఎక్కడి చెత్త అక్కడే కనిపిస్తుంది. డ్రైనేజీలో వ్యర్థాలు నిండి కంపు కొడుతున్నాయి. దుర్వాసనతో స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వర్షాకాలం



మురుగునీరు నివాసాల మధ్య నిలిచి ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది.

**5వ డివిజన్ పారిశుద్ధ్యం నిర్వహణ అధ్వానం.**
నస్పూర్ మున్సిపాలిటీ కార్పొరేషన్ లో విలీనం కాగా ఏడాది జరిగిన అభివృద్ధి జరగడం లేదు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు, చెత్త చెదారం ఎక్కడికక్కడి నిలిచి ఉండటంతో అధ్వాన్నంగా మారింది. నివాసాల సమీపంలో మురిగి కూపాలుగా మారడంతో డివిజన్ ప్రజలు దోమల బెడద రోజు రోజుకు పెరుగుతుంది. రాత్రి, పగలు తేడా లేకుండా రక్తం పీల్చుతున్నాయి. దోమల నియంత్రణలో అధికారులు విఫలమవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాఠశాల సమీపంలో చెత్తా చెదారం ఉన్న పట్టించుకోవడం లేదు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మురుగు నిలిచిన చోట దోమల వృద్ధి చెందకుండా కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లాల్సి ఉన్న పట్టించుకోవడం లేదు. గత పాలకులు స్థానిక సమస్యలు పట్టించుకోలేదన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

**కొత్త కార్పొరేటర్ పై ఆశలు..**
నూతనంగా గెలుపొందిన 5వ డివిజన్ కార్పొరేటర్ రాజేశ్వరి మా సమస్యలు పరిష్కరిస్తారని డివిజన్ ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు. మురుగు, చెత్తా చెదారం తొలిగించి, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఎన్నికల ముందు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పిన కార్పొరేటర్ సమస్యలపై ఎలా స్పందిస్తారో చూడాలి.

## కేసీఆర్ అలుపెరుగని పోరాటంతో తెలంగాణ

**మంచిర్యాల, ఫిబ్రవరి 17(నినాదం):** మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొన్నారు. కెసిఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం నస్పూర్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాడి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి, ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని కొనియాడారు. కెసిఆర్ గారు దూరదృష్టి, పట్టుదల, నాయకత్వ లక్షణాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన ఆయన సేవలు చిరస్మరణీయం అన్నారు. రైతు సంక్షేమం, పేద ప్రజల అభ్యున్నతి, నీటిపారుదల ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నాయకుడు అన్నారు. ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని, మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం



లో రాష్ట్ర యువజన నాయకులు నడిపల్లి విజితరావు గారు, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు అక్కూరి సుబ్బన్న, పట్టణ కార్యదర్శి మేరుగు పవన్ కుమార్ 4వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సురేందర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి, మాజీ వైస్ ప్రెసిడెంట్ పెట్టం లక్ష్మణ్, మహిళా నాయకురాలు అత్తి సరోజ,మాజీ కౌన్సిలర్లు వంగ తిరుపతి అహ్మద్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్‌తో సింగరేణి పరిరక్షణ

**మంచిర్యాల, ఫిబ్రవరి 17 (నినాదం):** సింగరేణి సంస్థ మనుగడ టీబీజీకేఎస్ తో సాధ్యమని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, భారాస రాష్ట్ర నాయకుడు విజిత్ రావు పేర్కొన్నారు. మంగళవారం నస్పూర్ లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయం నందు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆర్కే 7 గని యువ నాయకులు దార వంశీకృష్ణ టీబీజీకేఎస్ యూనియన్ లోకి చేరడంతో స్వాగతం పలుకుతూ కండువా కప్పి స్వాగతించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్,




పట్టణ అధ్యక్షులు అక్కురి సుబ్బన్న, వంగ తిరుపతి, పెట్టం లక్ష్మణ్, తదితరుల పాల్గొన్నారు

## నూతన మేయర్‌కు శుభాకాంక్షల వెల్లువ

**మంచిర్యాల, ఫిబ్రవరి 17 (నినాదం):** మంచిర్యాల కార్పొరేషన్ నూతన మేయర్ గా ప్రమాణ స్వీకారం చేసిన మధుకర్ కు శుభాకాంక్షలు వెల్లు వెత్తాయి. కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, ప్రజలు పెద్ద ఎత్తున మేయర్ నివాసానికి వచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధికి క్రియాశీల పాత్ర పోషించాలని వారు ఆకాంక్షించారు.



### ఐ.ఎన్.టీ.యు.సీ అర్జీ-2
## వైస్ ప్రెసిడెంట్ కి సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి17 (నినాదం):** రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేటర్ గా గెలుపొందిన సింగరేణి ప్రతినిధ్య కార్మిక సంఘం ఐ.ఎన్.టీ.యు.సీ రామగుండం రీజియన్-2 వైస్ ప్రెసిడెంట్ బదావత్ శంకర్ నాయక్ ను వకీల్ పల్లి మైన్ పిట్ కమిటీ నాయకులు సన్మానించారు. మంగళవారం అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలలతో సత్కారించి శాలువాతో సన్మానించారు. వీకేపీ మైన్ పిట్ భూమయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ర్యాకం శ్రీకాంత్, బ్రాంచ్ సెక్రటరీ విజయ్, అశోక్ తదితరులు ఉన్నారు.

### చైర్మన్, వైస్ చైర్మన్
## పదవుల్లో దళితులకు స్థానమేది

**ముగ్గురు దళిత కౌన్సిలర్లు గెలిచిన అవకాశం ఇవ్వరా**

**కృష్ణంరాజుకు గాని ఒక మహిళా కౌన్సిలర్‌కు వైస్ చైర్మన్ ఇవ్వకపోవడం శోచనీయం**

**దళిత ప్రజాసంఘాల నాయకులు**

**కొడంగల్, ఫిబ్రవరి 17(నినాదం) :** కొడంగల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపిక అనంతరం దళిత ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులలో దళితులకు స్థానం లేదా ప్రశ్నించారు. మాదిగ సామాజిక వర్గాన్ని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే వాడు కుంటున్నారనీ ఆవేదన వ్యక్తంచేశారు.ప్రజాస్వామ్య బద్ధంగా ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచిన దళిత కౌన్సిలర్ల ను చైర్మన్ లేదా వైస్ చైర్మన్ గా పదవులు కేటాయిస్తే బాగుండేదని ఆశాభావం వ్యక్తంచేశారు.కొడంగల్ మున్సిపల్ ఎన్నికల్లో దళిత సామాజిక వర్గానికి ఇద్దరు మహిళలు,ఒక యువకుడు కౌన్సిలర్లు గా గెలుపొందినప్పటికీ కనీసం వైస్ చైర్మన్ పదవికి కూడా స్థానం లేదా అంటూ దళిత ప్రజాసంఘాల నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కృష్ణంరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు



నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ, యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్ గా కొనసాగుతున్నారు.

**కృష్ణంరాజు కు వైస్ చైర్మన్ ఇవ్వాల్సిందే..**
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా అత్యంత భారీ మెజారిటీతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎం.కృష్ణంరాజు కు మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి కేటాయించాలని,ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పునరాలోచించాలని అంబేద్కర్ ప్రజాసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు అన్నారు.కృష్ణంరాజు ఏనాడూ పార్టీలు మారలేదని, కాంగ్రెస్ పార్టీ లో కొత్త వ్యక్తి కాదని, ఏళ్ళతరబడి కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ, పార్టీ ని బలోపేతం చేశారని రమేష్ బాబు అన్నారు.ఎవరూ లేని సమయం లో అన్నీ తానై కాంగ్రెస్ పార్టీ ని నిలబెట్టారని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ ని వదలలేదని గుర్తు చేశారు.ఇంత నాఖార్సైన కాంగ్రెస్ నాయకుడిని వైస్ చైర్మన్ ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు.కృష్ణంరాజుకు వైస్ చైర్మన్ పదవి ఇవ్వకపోవడం అంటే దళితుల పట్ల ముఖ్యమంత్రి కి, కాంగ్రెస్ పార్టీ కి బేధాభిప్రాయాలు ఉన్నాయనే అనుమానం దాపురిస్తుందని రమేష్ బాబు అన్నారు.రాజకీయ, సామాజిక, నైతిక విలువలు కలిగిన విద్యావంతుడైన కృష్ణంరాజు కు వైస్ చైర్మన్ పదవి ఇవ్వాల్సిందే నని రమేష్ బాబు డిమాండ్ చేశారు.

### రెండోసారి వాయిదా తర్వాత
## నిర్ణయం ఎన్నికల కమిషన్ దే

**స్పెషల్ ఆఫీసర్ జీవరత్నం**

**నిర్మల్ ప్రతినిధి,(ఖానాపూర్) ఫిబ్రవరి17 (నినాదం):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ వరుసగా రెండో రోజు కూడా వాయిదా పడింది. నిన్న కోరం లేక వాయిదా పడిన ఈ ఎన్నికలు, నేడు కూడా అదే పరిస్థితి తలెత్తడంతో నిర్వహించడం సాధ్యపడలేదు. ఈ పరిణామాలపై మున్సిపల్ ప్రత్యేక అధికారి జీవరత్నం కీలక ప్రకటన చేశారు.

**ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు:**
ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ, నిర్ణీత సంఖ్యలో సభ్యులు హాజరుకాకపోవడంతో ప్రక్రియ స్తంభించిపోయింది. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ జీవరత్నం మాట్లాడుతూ.. వరుసగా రెండో రోజు కూడా ఎన్నిక వాయిదా పడిన విషయాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. తదుపరి ఎన్నికల నిర్వహణ ఎప్పుడు ఉండాలి? ఏ ప్రాతిపదికన జరగాలి? అనే అంశాలపై ఎన్నికల కమిషన్ ఇచ్చే ఆదేశాల మేరకే ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.

**బలమైన బందోబస్తు మధ్య వాయిదా:**
జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల పర్యవేక్షణలో భారీ భద్రత ఏర్పాటు చేసినప్పటికీ, రాజకీయ సమీకరణాల నేపథ్యంలో సభ్యుల గైర్హాజరీతో ఎన్నిక వాయిదా పడటం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ వాయిదాతో ఖానాపూర్ మున్సిపల్ పీఠంపై ఉత్కంఠ మరింత నెలకొంది. తదుపరి నోటిఫికేషన్ వచ్చే వరకు ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయినట్లేనని అధికారులు పేర్కొన్నారు

## కెసిఆర్ జన్మదిన వేళ గ్రీన్ ఇండియా చాలెంజ్

**నిర్మల్‌లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే జాదవ్ అనిల్**

**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 17.( నినాదం):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలు నిర్మల్ జిల్లాలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపునిచ్చిన లిలి'గ్రీన్ ఇండియా ఛాలెంజ్'లిలిలో భాగంగా నిర్మల్ జిల్లా కొండాపూర్ లోని తెలంగాణ భవన్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.

**కేసీఆర్ సంకల్పంతోనే పచ్చని తెలంగాణ:**
ఈ కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ అశోక్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన 'హరితహారం' పథకం ద్వారా రాష్ట్రమంతా పచ్చని వాతావరణం నెలకొందని కొనియాడారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆయన చేసిన గొప్ప సంకల్పమే నేడు మనకు పచ్చదనాన్ని అందిస్తోందని, ఆయన జన్మదినం పురస్కరించుకుని ఈ హరిత సేవలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, హరిత సేన కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొని కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబరాన్ని తాకేలా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మిర్జంపేటలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు**

**గ్రామ శాఖ అధ్యక్షుడు కల్వల కిషన్ రెడ్డి**



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 17(నినాదం):** ఉద్యమ సారధి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడు క లు పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట గ్రామంలో మాజీ సర్పంచ్ పుప్పాల నాగా ర్జున రావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు(3వ వార్డు సభ్యులు) కల్వల కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబరాన్ని తాకేలా నిర్వహించారు. ఈ సందర్భం గా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంత రం వారు కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారో గ్యాలతో ఉండాలని భగవంతుని కోరుతున్నామ ని తెలిపారు. మాజీ సర్పంచ్ సిరికొండ కొమరయ్య, బుర్ర సుమన్, మూల రా జు, కుమార్ సదానందం ,సందీప్,శ్రీనివాస్, వెం కటేష్ , వెంకటరెడ్డి ,తిరుపతి, సూర్య నితీష్పల్ల రాజు, అదీ సుమన్, వంగేటి సంతోష్, కొప్పుల రమేష్ ,అనుమాల తిరుపతి, ఒర్సు శ్రీను నల్ల గొండ రంజిత్, ఉయ్యాల ఓదలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదీ జైలు శిక్ష

**రూ.10,వేల జరిమానాతో పాటు కఠిన గార శిక్ష విధించిన జిల్లా జడ్జ్ కె.సునీత**

**నేరాలకు పాల్పడేవారు చట్టం నుండి తప్పించుకోలేరు పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొంకెన రవి**

**పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 17 (నినాదం) :** సుల్తానాబాద్ పోలీస్ పరిధిలోని కొదటి సంపత్ రావు తండ్రి.చెందర్ రావు వ 38 సం,రాలు,కోదురుపాక గ్రామ నివాసుడు.కేస్ వివరాలు ఇలా ఉన్నాయి.ఫిర్యాదు దారుడు తెలిపిన వివరాలు ప్రకారం కొదటి రామారావు కోదురుపాక ప్రస్తుతం నివాసం గోదావరిఖని.తన తండ్రి చనిపోవడంతో తల్లి చెంద్రమ్మ ఒక్కతే కుదురుపాక గ్రామంలో నివాసం ఉంటున్నారు.నిందితుడు కోధాటి సంపత్ రావు చిన్ననాటి నుండే చదువుకోకుండా జులాయిగా తిరిగేవాడు,తాళాలు వేసిన ఇళ్లలో దొంగతనాలు చేసి అట్టి డబ్బులు అయిపోయే వరకు జలసాలు చేసేవాడు.తన చేతిలో డబ్బులు అయిపోయాక 2019 సం,రంలో ముద్దాయి తన ఇంటి ముందు ఉన్న తన పెద్దమ్మ అయినా కోదాటి చంద్రమ్మ ఇంట్లో ఒక్కతే ఉంటున్న విషయం గమనించి,ఆమె మెడలో బంగారం గొలుసును ఎలాగైనా దొంగతనం చేయాలని పథకం వేశాడు.చంద్రమ్మ ఇంట్లో ఎవరు లేని సమయంలో రాత్రి ఒంటరిగా ఉంటున్న ఆమె ఇంట్లోకి ప్రవేశించి అక్కడే ఉన్న పీతతో చంద్రమ్మ తలపై బలంగా కొట్టగా మృతురాలు చంద్రమ్మ అక్కడే అక్కడే మృతి చెందింది. మృతురాలి మెడలో ఉన్న బంగారు గొలుసు లాక్కొని నిందితుడు సంపత్ రావు అక్కడి నుండి పారిపోయాడు.సంపత్ రావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతురాలి కొడుకు కొదటి రామారావు పై సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.అప్పటి సుల్తానాబాద్ ఎస్.ఐ.ఎస్.రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అప్పటి సుల్తానాబాద్ సీ.ఐ.జి. మహేందర్ రెడ్డి పరిశోధన ప్రారంభించి ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినారు.అనంతరం నేర పరిశోధన పూర్తిచేసి చార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేయగా,పెద్దపల్లి జిల్లా జడ్జ్ సునీత కుంచాల ఇరువురి వాదోప వాదనలు విన్న తర్వాత నిందితుడు కోదాటి సంపత్ రావు నేరం చేసినట్లు రుజువు కావడంతో,నిందితుడికి జీవితకాలం కఠిన కారాగార శిక్ష అలాగే రూ,10 వేలు జరిమానా విధించినారు.ఈ కేసులో నేరస్తునికి శిక్ష పడడానికి ముఖ్యపాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొంకెన రవి సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు. పెద్దపల్లి డి.సి.పి.బి.రాశీరెడ్డి,పెద్దపల్లి ఏ.సి.పి.జి.కృష్ణ పర్యవేక్షణ లో సాక్షులను ప్రవేశ పెట్టడానికి సహకరించిన సి.ఐ.జి.సుబ్బారెడ్డి సుల్తానాబాద్ ఎస్ఐ.పి.చంద్రకుమార్, కోర్టు కానిస్టేబుల్ పి.శ్రీనివాస్,హెచ్.సి. కానిస్టేబుల్ లిజన్ ఆఫీసర్ 204,పి.కోటేశ్వర రావు.2465 లను రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐ.పి.ఎస్.డి.ఐ.జి ప్రాసిక్యూషన్ బృందానికి అభినందనలు తెలిపినారు.

### చైర్మన్ వైస్ చైర్మన్‌లను
## సన్మానించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్

**మహాదేవపూర్ ఫిబ్రవరి 17, (నినాదం):** నూతనంగా ఎన్నికైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మున్సిపాలిటీ చైర్మన్ బుర్ర కొమరయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాసులను జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు మంగళవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర





సత్యనారాయణ రావు అండదండలతో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో భూపాలపల్లి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. తోటి కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సల్లూరి సమ్మయ్య, జవ్వాజి తిరుపతి తో పాటు పలువురు పాల్గొన్నారు.

